The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) WEDNESDAY 12.7-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో ఇచ్చుటకు పరిమితి లేదు.

102685

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ఆషాఢ బ॥౫ బుధవారము ౬-౧౦-౧౩౪౨ ఫ॥ { సంచిక ౨౦

బ్రిటను ఇండియాకు స్వాతంత్ర్యము నీయని దెందుకు?

రోదర్ మోరుగారు నిజము చెప్పుచున్నారు వినండి

భారతీయులు తమ దేశపరిపాలనమందు తమకు సంపూర్ణస్వాతంత్ర్యము నీయవలసినదని అనేకవిధముల మొఱపెట్టుచుండగా బ్రిటిషువారు ఒక్కొక్కరు ఒక్కొక్కయుక్తితో యిప్పుడు భారతీయులు అనుభవించుచున్నంత స్వాతంత్ర్యముచాలును అని సమర్థించుచుండుటయు, క్రొత్త రాజ్యాంగమును ఉభయులముకలసి సంభాషించుకొని ఉభయానుకూలముగా నిర్మించుకొందమనియు చెప్పుచుండుటయు మనము కనుచున్నాము. అనలుపల్లెలలో జీవించువారు యెక్కువమందియనియు వారు స్వాతంత్ర్యమును కోరుటలేదనియు, యిప్పుడు స్వరాజ్యమునిచ్చుటవలన ఆ అమాయకు లకు కష్టములుగల్గుననియు రాజ్యమంతయు ధనికులచేత ఆక్రమించుకొన బడుననియు ఒకకొందరు వాదించుచున్నారు. మరికొందరు అల్పసంఖ్యాకుల సమస్యయే పరిష్కారము కాకుండగా స్వరాజ్యము ఎట్లుసుఖప్రదముకాగలదు అని శుష్కంకలు వేయుచున్నారు. ఈ అభిప్రాయములన్నియు పార్లమెంటు మొదలగు ప్రభుత్వసంస్థల సభలలోనేగాక ఖాసీసంస్థల సభలలోగూడ బ్రిటిషువారిచే వెల్లడింపబడుచున్నవి. ఇండియాకు స్వరాజ్యమీయరాదు అని ప్రచారముచేసి పార్లమెంటును ఇండియాకు స్వరాజ్యశాసనమును తయారుచేయనీయకుండుటకై బ్రిటిషుకన్సర్వేటివుపక్షమువారు ఇంగ్లాండులోను తీవ్రప్రబోధము చేయుచున్నారు. ప్రభుత్వమువారిచ్చెదమన్న నామమాత్ర స్వరాజ్యముకూడ తగదనిఅనేకులు వచ్చిన కన్సర్వేటివులు గగ్గోలుపెట్టుచున్నారు. ఈమధ్యనే జరిగిన ఒకసభలో ఉత్పవాదులును ప్రభుత్వపక్షమువారును తమతమ అభిప్రాయములను వాదింపగా తుదకు తీర్మానమేటు కూడ నిర్ణయింపబడలేదు. ఇండియాకు స్వరాజ్యమునీయకూడదు అను యీబ్రిటిషువారి పట్టుదలలో రహస్యమంతయు వారు సామాన్యముగా బైటికి చెప్పకొందురులేదా, లేక వేరేదేమైనగలదా అనుసంశయము జనింపని భారతీయుడుండడు. ప్రభుత్వపక్షము తాముయేమో యిచ్చుచున్నట్లు కనబడుటయు కొందరు కన్సర్వేటివులు ఏమాత్రము అధికారమునుయ్యుటయు పట్టినటనలేదనియు, వాస్తవముగా బ్రిటిషువారందరి హృదయము ఒక్కటేయనియు ప్రభుత్వపక్షకన్సర్వేటివులని అతివాదికన్సర్వేటివులనిగాని లిబరల్ లేబరు పక్షములనిగాని యుండినూవిషయమున భేదముండజాలదనియు క్రింద ప్రాయబడిన వ్యాసము స్పష్టముచేయగలదు. ఈవ్యాసకర్త కన్సర్వేటివుపక్షమునకు చెందిన వైకౌంటురోదర్మోరు గారు. వారువ్రాయునునన్నులో దాచుకొనక చర్చిలుగారి మాదిరి ఇండియాకు స్వరాజ్యము నిరాకరింప బడుటకు నిజమైన కారణమును డెయిలు మైలుపత్రికలలో ప్రకటించిన ఈవ్యాసములో తెలిపినందుకు భారతీయుల నెంతయుకృతజ్ఞతా బుద్ధిబద్ధులను జేయుచున్నారు. వీరు చెప్పినకారణ మొకటే— ఇండియాకు స్వరాజ్యమిచ్చినచో ఇంగ్లండుకుపస్తు.

ఇండియా — ఈ పిచ్చి

దేవతలు కామెవరిని నాశనముచేయదలతురో వారిని మొదట పిచ్చివారిని జేతురు

ఈ సుగ్రీవముక్కు శాస్త్రవచనము నిరూపించుటకు మన రాజకీయ పురుషులయొక్క యిండియా సంబంధమైన పిచ్చి కంటె ఎక్కువ నమ్మకము కలిగించునట్టి నిదర్శనము వేఱొకటి ఉన్నదా?

బ్రిటను యిప్పుడు మహాసంధిగ్దావస్థలో నున్నది. అది మనముద్రాలకెర బ్రేకను మనంది అవాశతదార్ధములను కొనుటకు నానాడు ప్రతిరోజు మనకు ౧౦,౦౦౦౦౦ పౌనులు ఖర్చుపెట్టవలసి వచ్చుచున్నది. ఈ మొత్తమును సంపాదించుటకు ఇది వరకున్న ధనము యిప్పటి యంత్రకష్టమైయుండిలేదు. అయినను సరిగా ఈ సమయమున కొందరు బాధ్యతగలవారు మన సంపత్తును ముఖ్యాధారమైన యిండియాను వదలివేయుటకు సర్వప్రయత్నములను చేయుచున్నారు.

మహాసంగ్రామ కాలమాదిగా, ఈ రాజ్యముయొక్క గొప్పశాఖలుమూడు— ఇండియా ఆఫీసు కాలనీల ఆఫీసు విదేశాంగమైన ఆఫీసు — ఇవి సామ్రాజ్యమునకు చేటుదెచ్చు పనులను చేయుచున్నవి.

౧౯౨౨ లో విదేశాంగ కార్యాలయము మనమప్పుడు అనుభవించుచుండిన యీజిప్టు సంరక్షణాధికారమును భగ్నముచేసి దానిస్థానములో ఈజిప్టును నిగ్రహానుగ్రహసమర్థమైన ఎవరికివనంటే వారికి — అనగా మన పైనికూడ — యుద్ధము ప్రకటించు అధికారముగల స్వతంత్రరాజ్యముగ జేసెను.

ఆదేశములో బ్రిటను దేశము ఆక్రమణనూదక మైన సేనను ఉంచియున్నదను మాటయే మరువబడినట్లున్నది. ఈజిప్టు నిగ్రహానుగ్రహసమర్థమైన స్వతంత్రరాజ్యమైనచో అందు బ్రిటిషువారి ఆక్రమణసేన యింకా యెందుకు ఉండవలెను— అని యిప్పుడు ఈజిప్టు దేశీయులు, చాలా బాగుగా అడుగుచున్నారు. విదేశాంగ కార్యాలయమువారి చిక్కు అయోమయమైన స్థితి. ఈజిప్టు బ్రిటిషు సరకులకు అనుకూలమైన అంగడి కావలసినమాట. అయితే యిప్పుడు అక్కడ మనవాణిజ్యము నానాటికి క్షీణించుచున్నది.

కాలనీల ఆఫీసు సీలోను గొప్పసంపదను కలిగించిన పూర్వరాజ్యాంగమును నాశనముచేసినది. ౧౯౩౧ దట ఆ ఆఫీసు ప్రాతరాజ్యాంగ స్థానములో క్రొత్తదానిని దయచేసినది. ఈరాజ్యాంగము సంపూర్ణముగా రాజకీయములో అనుభవములేని సీలోను దేశీయుల చేతులలో నున్నది. దా

ఇరువది వార్లింగ్టను మాదిరి బ్రిటిషు అధికారమును బ్రిటిషు వాణిజ్యమును ఆదేశమునుండి తరిమివేయుటకు యత్నించు చున్నారు.

కాగితముమీద గవర్నరుకు చాలా అధికారములున్నవి అయితే కాగితపు సంరక్షణలు ఏమాత్రము పనిలేనివని ఈవిషయము భవిష్యత్తులో రుజువుకాగలదు. మొన్న మొన్ననే శాసనసభలో గవర్నరుగారి ప్రయాణభత్యములకు ఓటుచేసినవారిలో ౭౬ కు రెట్లు అధికము. ఈసారి అదికూడ నిరాకరింప బడునని వార్త తెలిసినది. అక్కీసములో సంచారము చేయకుండ గవర్నరు తన పనులను నిర్వహించుట సాధ్యముకాదు. సిలోను శాసనసభయొక్క ఈ చర్యను చూచినచో ఇండియాయొక్క క్రొత్త రాజ్యాంగము ననుసరించి పనిచేయవలసిన వైస్రాయి గారికి పరిస్థితులు సుఖమైనవిగా నుండగలవనితలంచవీలులేదు.

[illegible] కాలనీల ఆఫీసుయిప్పుడు మలయావిషయములలో వేలుపెట్టుచున్నది. కాబట్టి సిలోనులో యిప్పటి శాసనకరమని రుజువగుచున్న పద్ధతియే ఈ సామ్రాజ్యాంతర రాజ్యములలో సైతము అవలంబింపబడునట్లు కనబడుచున్నది.

ఇటువంటి నాశమే ఇండియా ఆఫీసుయొక్క విధానములను పట్టిపీడించుచున్నది.

[illegible]నుండి బ్రిటిషువారు కష్టపడి ఏర్పరచినటువంటి దానిని ఛిన్నాభిన్నము చేయుడు—ఇదిపద్ధతి.

ఇండియా పరిపాలనలో మార్పు మొదట రాష్ట్రములలో ప్రారంభము కావలెనని సైమనుకమిషనువారు మూడేండ్లక్రిందట స్పష్టముగా చెప్పియున్నారు.

సైమనుకమిషను ఏమిచెప్పిన నేమి! దానిని పనులన్నిటిని నిరాకరింపుము. మనము ఇండియా పరిపాలన సంస్కరణమును కేంద్రప్రభుత్వములో ప్రారంభించెదము.

ముందుకు నడచుటలో చిక్కులున్న నేమి? ఇట్లు చేయుటవలన మనము ఇండియాను పోగొట్టుకొనవచ్చును. సరే దానిని మనమెట్లైనను పోగొట్టుకొందుము.

ఇది ఇండియా ఆఫీసువారిపద్ధతి—పద్ధతికాదు నిజముగా పిచ్చి.

ప్రస్తుతస్థితి—ఇండియా సివిల్ సర్వెంట్లు [illegible] యున్న [illegible] వారిపై ఆధారపడియుండు [illegible] ఒకఘంటకు [illegible] మటుకై ఇండియా ప్రభుత్వము కొన్ని సంవత్సరములనుండి ఆ ఉద్యోగుల జీతములనుండి బలవంతముగా కొంత మినహాయింపులు చేయుచువచ్చినది

ఈఖర్చు యిప్పటికి ౪౦౦౦౦౦౦ పౌనులు అయినది. ప్రభుత్వము ఈధనమును తనయిష్టమువచ్చినట్లు అన్నిపనులకు ఉపయోగించుచున్నది

ఈధనమునకు డబ్బుకట్టినవారును పెన్షనుదార్లును ఆడబ్బు నంతయు లండనులో ఒకప్రత్యేకట్రస్టీకి ఒప్పగింపవలసినదిగ గోరుచున్నారు.

ఇండియా ప్రభుత్వముయొక్క ఆర్థికకార్యదర్శిగారు ఇందుకు ఒప్పుటలేదు. ఆడబ్బుమరియొక [illegible] ఇండియాలో ఉంచబడవలెనని ఆయన సూచించుచున్నాడు. చూచేగా [illegible] నిదర్శనమున్న, భారతజాతీయ నాయకులు ఇండియాలో బ్రిటిషువారికి సంబంధించిన దానినంతయు వశపరచుకొనవలెనని చేయుచున్న [illegible] ఆయనకు తెలియనట్లున్నది.

మనము, అంతవరకు ఈ అధికారులంత పిచ్చివాండ్రమా!

"డెయిలీ మెయిలు"

జాయింటుస్టాకు కంపెనీలు

౧౯౩౩ జనవరిలో జాయింటుస్టాకు కంపెనీలలెక్కలను వ్యాపారవార్తా ప్రచురణశాఖవారిపుడు ప్రకటించుచున్నారు. ౧౯౩౩ జనవరిలో 28 కంపెనీలు రు ౩౦.౨ లక్షల నిక్షిప్తమూలధనముతో క్రొత్తగా రిజిష్టరుచేయబడెను. అందులో ౧౯ కంపెనీలు ౬౯ లక్షల నిక్షిప్తమూల ధనముతో బెంగాలులో రిజిష్టరయ్యెను. ౬.౧ లక్షల నిక్షిప్తమూలధనంతో మూడు కంపెనీలు బర్మాలో రిజిష్టరయ్యెను.

౪౯ లక్షల నిక్షిప్త మూలధనంగల [illegible] కంపెనీలు [illegible] నిలిచిపోయి, ౧౯౩౩ జనవరిలో సమాప్తి చెందెను. ౧౯౩౩ జనవరి ౧వ తేదికి పూర్వమే దివాలతీసిన ౧౭ కంపెనీలు ఆనెలలో పూర్తిగా సమాప్తమయ్యెను.

౧౯౩౩ జనవరిలో భారతదేశములో నున్న జాయింటుస్టాకు కంపెనీల నిక్షిప్త మూలధనంలో ౪౯ లక్షలు తగ్గింపు కలిగెను.

బ్రిటిషు ఇండియాలోను, హైదరాబాదు, బరోడా, మైసూరు, తిరువాన్కూరు రాజ్యములందును ౧౯౩౩ జనవరిలో రిజిష్టరైన కంపెనీలను ౧౯౩౨ ఏప్రిలు మొదలు ౧౯౩౩ జనవరిలోగా రిజిష్టరైన కంపెనీలను సంగ్రహ వృత్తాంతము ప్రకటింపబడినది.

హైదరాబాదుహరిజన సేవకసమితి

ఒక విజ్ఞప్తి

హరిజనసేవకసమితి హైదరాబాదు రాష్ట్రము నందు హరిజనుల సేవగావించు నిమిత్తము ౧౯౩౩ సంవత్సరారంభమున స్థాపింపబడిన సంగతి పాఠకు లెరింగియేయుందురు. ఇది ఢిల్లీయందలి సర్వెంట్సు ఆఫ్ అంటచబుల్ సొసయిటీ (Servants of untouchable Society) యొక్క శాఖగా 16-6-33 తేదీన [illegible]బాగుయందు సమావేశపరచబడిన మహాజనసభచే తీర్మానింపబడినది.

ఈసంఘమును ఢిల్లీయందలి సంఘమునకుశాఖగానుంచుట వలన ఎన్నియో విధములలాభకారికాగలదు. ప్రథమమున [illegible]క్రమముగా వారి సహాయముల బడయనున్నది. ఇచ్చట సంఘ వ్యయములలో సగముభరించు నిమిత్తము వాగ్దానము ఇదివరకే గావింపబడినది. సగముకంటె ఎక్కువసహాయము గావించు నందులకు ప్రయత్నము గావించుచున్నాము. ప్రయత్న ఫలితములు ముందు తెలియజేయగలము.

[illegible] సంబంధముగలవారు కలుగునదేమన ఇచ్చట హరిజనసేవకులకు అఖిలభారతదేశసంఘకార్యాలయమునుండి [illegible] యొక విధమైన ధైర్యముతమపైననమ్మకము (Self confidence) కలుగజేయుచున్నది మహాత్మగాంధి శ్రీయుతులు, బిర్లా, ఠక్కరు, దేవధరు మొదలగు సుప్రసిద్ధ భారత నాయకులీ సంఘనిర్మాణము నందుండుట యెంతయో ధైర్యమునకు కారణము.

మూడవ విషయమేమనగా ఢిల్లీ యందలి సంఘమునకీ సంఘము శాఖగా నుంచడము ఇచ్చటి కార్యకర్తలకు తగిన ఉపదేశములు కార్యక్రమపద్ధతి, ఢిల్లీనుండి ఎప్పటికప్పుడు తెలుసుకొను అవకాశము కలుగును. ఇచ్చటి హరిజన సేవకులు తమకర్తవ్యము [illegible] పైనుండివచ్చు సూచనలకైనను మెలగగలరు.

ఇన్ని లాభములను గమనించియే సభ్యులందరు అంగీకరించిరి. ముఖ్యసంఘము అస్పృశ్యతా పిశాచము నంతరింపజేయుటకై తీవ్ర ప్రయత్నము గావింపవలసియున్నది. ప్రస్తుతము హైదరాబాదు రాష్ట్రమందు ఎన్నియో సంఘములు, వ్యక్తులు, హైదరాబాదు పట్టణమందును, రాష్ట్రమునందును, గావించుచున్నారు. వీరందరును, హరిజనసేవక సంఘమునకు తాము గావించిన కార్యక్రమముయొక్క రిపోర్టులను వారమునకైనను పక్షమునకైనను యొకపర్యాయము పంపించిన, స్థానిక పత్రికలయందును, ఢిల్లీయందలి "హరిజన" పత్రికయందును ప్రకటించు ఏర్పాటులు గావింపబడును.

ప్రస్తుతము [illegible] ఈసంఘము యొక్క శాఖ లేర్పడవలసినవి ఇతర జిల్లాలయందు గూడా దీనికొక శాఖ లేర్పడునట్లు ఆఫీసునకు తెలియజేసినచో, ప్రస్తుతము ఆర్థికసహాయము గావింపలేకపోయినప్పటికిని ఇతరవిధములైన సహాయములు గావింపగలము. అట్టిసహాయము విషయములోగూడా ఆలోచించుచున్నాము.

[illegible] ముఖ్యమైన [illegible] హిందువుల [illegible] హిందూ సమాజము [illegible] "[illegible]" తో పనిజేసిన [illegible] ఇక హిందువులు తమ భవిష్యత్ [illegible] రాష్ట్రము [illegible] గా నుండవలయునని అభిలాష గలవారైన, ఈ ఉద్యమమునకు సరియైన [illegible] ము, అనగా, వైతిక సహాయమును యొసంగుట తమ కర్తవ్యముగా యెంచవలయును.

హిందూసంఘమునకు చెందినవారును మాకు సహాయము గావించినచో మా సంతోషముతో నంగీకరింతుము.

ఇట్లు విన్నవించు,

హ. జ. సేవక సమితి	రావి. నారాయణరెడ్డి
౪౧౧ [illegible]బాగ్	జి. జగన్నాథం
రెసిడెన్సి	బస్వంతరావు
హైదరాబాదు దక్కను	కార్యదర్శులు

౧౩౪౧ ఫ॰ వ్యవసాయనివేదిక

ప్రభుత్వ విమర్శనము

౩౧ తీరు ౧౩౪౧ ఫ॰ తో ముగియు సంవత్సరములో వ్యవసాయ శాఖయొక్క పరిపాలనముగూర్చి డైరెక్టరుగారు నివేదికను పూర్తి చేసినారు. దానిపై మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారు చేసిన విమర్శలో క్రింది విషయములు తెలుప బడినవి.

నివేదిక గతసంవత్సరములోకంటె రెండు నెలలు ముందుగా వెలువడినది. అందు సామాన్యముగా వ్యవసాయశాఖ యొక్క పరిపాలనా విషయములున్నవి. శాస్త్రపరిశోధన మున్నగు పారిభాషిక విషయములు ప్రత్యేక నివేదికలో తెలుపబడినవి. పంజాబు ప్రభుత్వ వ్యవసాయశాఖలోచేరినఖాన్ సాహెబు మిరుజా అహమద్ ఆలీ సాహెబుగారు బుణముగా గైకొనబడి పశ్చిమ తెలంగాణా ప్రాంతమునకు డిప్యూటీ డైరెక్టరుగా నియమింపబడిరి.

వ్యవసాయశాఖ మరియొకవిధముగా ఏర్పరచబడెను. అధికారములు డైరెక్టరుగారి నివేదికలో గలవు.

నిజామాబాదు జిల్లాలోని నిజాంసాగరు ఫారము మూతవేయబడి దానికిబదులు రుద్రూరులో శాశ్వతమైన మరియొక ఫారము కొనబడెను. అచట చదునుచేయుపని జరుగుచున్నది. అశేరుఫారము క్రొత్త తూర్పు తెలంగాణా భాగమునకు మార్చబడినది. పర్భణీఫారములో చదునుచేయుట పూర్తియైనది. సంవత్సరాంతములో కర్ణాటకభాగమునకు రాయచూరులో భూమి కొనబడెను. భూమిఫారమునకై సిద్ధము చేయబడుచున్నది. పశువులను పెంచుఫారము హాలను స్థాపించుటకు ప్రారంభించినది.

వరిలో యిప్పుడుపయోగింపబడుచున్న వాటికంటె ఎక్కువ ఫలితమునిచ్చు రకములు మూడు విడదీయబడినవి. రాబోవు ఋతువులో వాటిని పల్లెలలో చూపింపవలసియున్నారు. ఆముదాలలోగూడ యిప్పటికంటె రెండింతల ఫలితము నియ్యగల రకములు మూడు కనుగొనబడినవి. గోధుమలలో పెట్టనూగాని భూములకు అనుకూలమైన గోధుముల రకములను కనుగొనుటకు యత్నములు చేయబడుచున్నవి. జొన్నల విషయమున క్రొత్తరకములను విడదీయుటకై చేసినప్రయత్నములు ఆశాజనకములైయున్నవి. ఎకరానికి యిప్పటికంటె ఎక్కువ ప్రత్తిని యివ్వగల రకమును గూడ వ్యవసాయశాఖవారు త్వరలో సప్లైచేయగలమని ధైర్యము పూనుటకు అవకాశమున్నది. తెలంగాణా ప్రాంతపు భూములలో వర్జీనియా పొగాకు అభివృద్ధి పరచుటకు అవసరమైయున్నది. కాబట్టి ఆమ్మోనియా సిఫారసు చేయబడినది. చెఱకును ఫిబ్రవరిలో వేయుటకుమారుగా జనవరిలోనే వేయుటవలన లాభము కనబడుచున్నది. పచ్చి రొట్టెవరికి బదులు వేయుటవలన యుక్తరసెరను వ్యవసాయ శాఖవారు రెండుమూడు సంవత్సరములలో తెలుపగలరు.

ప్రచారము ౫ జిల్లాలకు చేయబడెను. రైతులభూములలో ఉదాహరణ ప్రదర్శనములు చేయబడెను. ఫలితముగా కోయంబత్తూరు రెండువేల చెఱకు పైరు వేయబడు విస్తీర్ణము గతసంవత్సరములో ౫౧౦ ఎకరాలుండినది. యిప్పుడు ౫౦౦౦ ఎకరాలైనది. కరీంనగర్ ౧౧౨ రకము వేరుసెనగ కాతిని ఎక్కువగా సెదజల్లుటచే వ్యవసాయశాఖవారు కావలసినంత సప్లై చేయలేకపోయిరి. బవిలొస్టక్ ప్రత్తి ఔరంగాబాదు జిల్లాలోను జయవంతురకపు ప్రత్తియు, గడగు నెం. ౧౪ ప్రత్తియు రాయచూరు జిల్లాలోను ప్రదర్శింపబడెను. మొదటిరకములో ౧౫౦౦ ఎకరాలకు కావలసిన విత్తనమున్ను, రెండవరకములో ౨౫౦౦ ఎకరాలకు కావలసినంతయు, మూడవరకములో ౩౦౦౦ ఎకరాలకు కావలసినంతయు రైతులకు పంచబడెను. ఏవిత్తనమైననేమి మేలురకములు ౩౦౩౪౪ ఎకరాలకు సరిపోవునంత పంచిపెట్టబడెను. సిఫారసు చేయబడిన ఎరువులన్నింటిలో ఆముదాలపిండి శ్రేష్ఠముగా పనిచేసినందున రైతులు దానినే విశేషముగా వాడుచున్నారు. ఇదివరకే మరట్వారాలోవలె తెలంగాణాలో మంచికపు పనిముట్లు వాడుకలో వేయబడెను. ఇప్పుడు ౨౦౫ అటువంటివి పంచిపెట్టబడినవి. గొంగళి పురుగులు మొదలగు పురుగుల బాధను తీసివేయువిధము ప్రదర్శింపబడినది. అదికూడ చాలా లాభకరముగ నుండెను.

బావులకై ౭౧ బోరింగులు వేయబడగా ఊట సిద్ధించెను. ఇంకను ఎక్కువకావలెనని అడుగుచున్నారు. రాయచూరు జిల్లాలో ఇండస్ట్రియల్ ఫండు ట్రస్టుయొక్క ఖర్చుతో బర్మాషెల్ కంపెనీవారి కంట్రాక్టుపై ౧౫౦౪ ఎకరాలు దున్నబడెను. వై. యం. సి. ఏ. వారు పంపిన ఒక సమర్థుని నిర్వాహణమున పతంచెరువులో గ్రామాభివృద్ధి కేంద్రమొకటి స్థాపింపబడెను.

తోట్ల మొదలగువాటికిని పండ్ల తోటలు మొదలగువాటికిని సంబంధించిన పరిశ్రమలగూర్చిన నివేదికలింకను అచ్చుపడలేదు. ప్రత్తిపంట పరిశీలన పూర్తికాలేదు.

వ్యవసాయ శాఖవారు చెప్పిన విత్తనముల నుపయోగించి వారికి తమ పొలములో అవసరమైనంత ప్రదేశము పరిశోధనార్థము యిచ్చు షరతులమీద తగిన రైతులకు సహాయము నిచ్చుటకై హైదరాబాదు ఫార్మింగు అసోసియేషనువారికి రూ ౧౦౦౦౦ లను ప్రభుత్వమువారు మూడుసంవత్సరముల వరకు మంజూరి చేసినారు. ప్రత్తిని మంచిదానిగా అమ్ముకొనునట్లు చేయుటకై రాయచూరు జిల్లాలో కోసాలువద్ద ఒకసంఘము యేర్పడినది.

ప్రత్తికి సిసకట్టుట మానివేయబడినది. సంస్థానమును తరభాగములో గోదావరీ ప్రాంతములో మంచిప్రత్తిని పెంచుపత్తితో కలుపుట చాలమట్టుకు తగ్గినది. దక్షిణములో కూడ చట్టమువలన మంచి ఫలితము కలుగవచ్చును.

అరబ్బీ హిందువులు

శ్రీయుత రఘుంధాసింహా అర్జున పత్రికలో యిట్లు వ్రాయుచున్నాడు —

మేము పూర్వము పంజాబునుండియు భారతభూమియొక్క యితర ప్రాంతములనుండియు యీ అరబ్బీదేశము వచ్చితిమి. ఇప్పటికిని హిందువులముగానే యున్నాము. మేము దుర్గాపూజకులము. దేవాలయములు కలవు. పూజారికలడు. హిందువులు యిచ్చటికివచ్చిన వారిని గురుదేవులనుగా భావించి సత్కరించుచున్నాము. మాభాష అరబ్బీభాషఅయిపోయినది. మామత గ్రంథములనుగూడ అరబ్బీలో వ్రాసికొని చదువుకొనుచున్నాము. మేముండురాష్ట్రమొకవిధముగా స్వతంత్రరాష్ట్రము. మొదట తుర్కీసుల్తాను అధీనములోనుండెను. జర్మనుయుద్ధము తర్వాత ఫ్రాంసుదేశము అధీనమైనది. మారాష్ట్రములో అరబ్బుల దవిలుల్ బుహాజ్ అందురు. అనగా "దుర్గాజనులు" అని యర్థము. మా అమీరును అత్రస్ అందురు. మాలో అనేకులు జుట్టు పెట్టరు. కొందరు పెట్టినారు. మావారు శివగణేశ పూజకులు. మా పూర్వులు ముసల్మానుల కర్బలా యుద్ధములో కూడ చేరి సహాయముచేసి రందురు. దుర్గను అరబీలో దుర్గాయందురు. అరబీలో గ కారములేనందున దుర్గయనిరేమో. మాపిల్లలకు మేము యుద్ధమందు శక్తి నిజాన నేర్పుదుము. యుద్ధములో చచ్చినవారికి వీరపూజ జరుగును. స్త్రీలుకూడ మహావీరాంగనలుగా నుందురు. మాకొరకై రెండుయుపదేశకులనిపంపి గీతాగ్రంథమును ఉపనిషత్తులను అరబ్బీలో వ్రాయించి అచ్చువేయించి మాకు పంచిపెట్ట బోధచేయించిన బాగుండునని మాహిందూసోదరుల ప్రార్థించుచున్నాము.

గాంధి వెల్లింగ్టన్‌గార్ల సంప్రదింపు సూచన

బొంబాయి, జూలై ౫, —

వెల్లింగ్టన్ ప్రభుపుగారితో గాంధిమహాత్ముల సంప్రదించుటకు పూనాలో సమావేశముగానున్న నాయకుల అంగీకారమును గాంధిగారు అపేక్షించెదరనియు, సమావేశమువారందులకు సమ్మతించిన పక్షమున సంభాషణ కొరకు అనుమతికోరుచు గాంధిగారు రాజప్రతినిధికి జాబువ్రాసెదరనియు తెలియుచున్నది.

పూనా సమావేశము కనీసము రెండుదినములు జరుగును. మొదటి దినము ప్రతినిధులందరు తమ తమ యభిప్రాయములను వెల్లడించెదరు. రెండవరోజు మహాత్ముడు సభలో ఉపన్యసించెదరని తెలియుచున్నది. ఇప్పటికి యీ కార్యక్రమమును సిద్ధపరచిరి. అవసరమైనచో కార్యక్రమమును మార్చుకొందురు. (హిందు)

ఇండియా జపాను వాణిజ్యసమస్య

ఇండియాకును జపానుకును వ్యాపార విషయములో గల యిబ్బందులు తొలగింప బడినవి. ఆగష్టు మాసాంతమున ఇండియాలో రాయబారములు ప్రారంభము కానున్నవి. రాయబారములను సాగించ వలసినదని బ్రిటిషు ప్రభుత్వము వారు భారత ప్రభుత్వమువారిని ఆజ్ఞాపించిరి.

దేశీయ సంస్థానములు

కాశ్మీర మహమ్మదీయులకై బైటివారి అందోళన

కాశ్మీర సంస్థానమునందు అఖిలభారత కాశ్మీర ఉపసంఘము (ఆల్ ఇండియా కాశ్మీర్ కమిటీ) అను సంస్థయొకటి ఉండెను. దీనికి సర్ మహమ్మదు ఇక్బల్‌గారు అధ్యక్షులుగా యుండిరి. కొంత కాలముక్రిందట ఇక్బల్ గారు అధ్యక్షుని పదవికి రాజీనామానిచ్చి కమిటీని మరల ఏర్పరుపవలెనని సూచించియుండిరి. ఈ సూచనను విచారించుటకు లాహోరులో జులై ౨౨ నాడు రాత్రి మహమ్మదీయులసభ జరిగెను. అబ్దుల్ అజీజు (బారిష్టర్) గారు అధ్యక్షత వహించిరి.

తాను అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చినందులకు కారణములను సర్ మహమ్మద్ ఇక్బల్ గారు వివరించిరి. ఇటీవల మహమ్మదీయసంఘపత్రమున గావింపబడిన ప్రకటన గూర్చి చెప్పుచు యితరమహమ్మదీయులు అఖిలభారత ముస్లిమ్ సభకు యిచ్చిన ద్రవ్యమంతయు ఒక్క అహమ్మదీయ సంఘమువారే యిచ్చిరనుమాట శుద్ధ అబద్ధమని ఆయన చెప్పెను. తాను అఖిలభారత ముస్లిమ్ సభాధ్యక్షుడు గూడననియు కొందరువ్యక్తులు చందాలు గూడ సభకు యిచ్చియుండిరనియు, ఆయన చెప్పెను.

సర్ మహమ్మద్ ఇక్బల్ గారిపై సంపూర్ణవిశ్వాసము దెల్పు తీర్మానమును సభవారామోదించిరి.

కాశ్మీరు కమిటీలో అన్నిపార్టీల మహమ్మదీయులు నుండవలెనని ఇక్బల్ గారు చేసిన సూచనను సభవారంగీకరించిరి. ఇందువలన కాశ్మీరు మహమ్మదీయుల హక్కులను రక్షించుటకు తగిన బలము చేకూరునని సభవారు తలంచిరి.

అఖిలభారత కాశ్మీరు సంఘమునకు ఇక్బల్‌గారే సభ్యులను నియోజింపవలెనని సభవారు కోరిరి. వీరు తమ నియమములను, నిబంధనలను తామే చేసికొందురు. ఇక్బల్‌గారు సూచించిన పేర్లను సభవారు అంగీకరించిరి. కాని కొందరు అహమ్మదీయ సంఘమువారి పేర్లను మాత్రము అంగీకరింపక యితరులను నియమించిరి.

రేవాలో శిస్తుల తగ్గింపు

రేవా సంస్థానములో పైరులు నష్టమైనందున లన కృషీవలులకు కలిగిన బాధను తగ్గించుటకై మహారాజుగారి ప్రభుత్వము అస్థాలైన రైతులకు వారు కట్టవలసియుండుభూమి శిస్తులలో నూటికి ౬-౧/౪ మొదలుకొని నూటికి 33 ౧/3 వరకు, ఆయా సంవత్సరములనుబట్టి, మాఫీ చేయుటకు ఆజ్ఞ యిచ్చినారు. ఈ ఆజ్ఞ ననుసరించి భూస్వాములు కూడ తమ కౌలుదార్లకు వారి వారి అర్హత ననుబట్టి వారు కట్టవలసిన మక్తాలను తగ్గింపవలసిన నిర్బంధము గలదు.

రేవాలో శిస్తులతగ్గింపు

రేవాసంస్థానములో పైరులు నష్టమైనందువలన కృషీవలులకుకలిగినబాధను తగ్గించుటకై మహారాజుగారి ప్రభుత్వము అస్థాలైన రైతులకు వారు కట్టవలసియుండు భూమిశిస్తులలో నూటికి ౬-౧/౪ మొదలుకొని నూటికి 33-౧/3 వరకు ఆయాసంవత్సరములనుబట్టి, మాఫీచేయుటకు ఆజ్ఞ యిచ్చినారు. ఈ ఆజ్ఞననుసరించి భూస్వాములు కూడ తమ కవులుదార్లకు వారి వారి యర్హత ననుబట్టి వారు కట్టవలసిన మక్తాలను తగ్గింపవలసిన నిర్బంధముకలదు.

సంస్థాన ప్రజల కష్టములు

వివిధ దేశీయ సంస్థాన ప్రజా సంఘముల యొక్కయు, సంస్థానప్రజా మహాసభ యొక్క దాహ్వానసంఘము యొక్కయు యాజమాన్యమున జూలై ౨౨ వ తేదినాడు బొంబాయిలో ఒక సభ జరుపబడెను. దానికి శ్రీయుత లక్ష్మీదాసురావుజీ తెయిర్సీగారు అధ్యక్షులుగ వరింపబడిరి.

తెయిర్సీగారు తమ ప్రథమోపన్యాసములో క్రింది విషయములను వివరించిరి. ఇప్పుడు బ్రిటిషు యిండియాలో నివసించు సంస్థాన ప్రజలు ౮ కోట్ల సంఖ్య గల్గి, పౌరులు అనుభవింపదగిన హక్కులలో నొకదానిని గాని అనుభవింపలేక కాలము గడుపుచున్న తమ సోదరీ సోదరులను మరువరాదు. ఈ దురదృష్టులు పశువులవలె జీవించుటకు యిష్టపడుటచేతనె తీవ్ర బాధలను తప్పించుకొనగల్గుచున్నారు. వారి ప్రభువుల దుష్పరిపాలనను నిరోధించి వారు మానవులనుభవింపదగిన హక్కులను పొందవలసి యున్నదని ప్రపంచమునకు తెలియజేయుటకు అనుకూలమైన కార్యసాధనము నొకదానిని నిర్ణయించుట వారి (బ్రిటిషుయిండియాలో నుండు సంస్థాన ప్రజల) విధియైయున్నది.

తెయిర్సీ గారికి పిమ్మట గులాబ్‌శంకర్ ఢోలాకియా, అడ్వొకేటుగారు ఉపన్యసించిరి. సంస్థాన ప్రజలు మొలకువతో నుండి తమ ప్రభువులు యిండియాలోను యిండియా వెలుపలను తమ విషయమున చేయు ప్రతికూల ప్రచారమును గమనింపవలెననియు, ఫెడరలురాజ్యాంగ శాసనమునుచేయుచున్నారు గనుక రాబోవు మహా సభలో సంస్థాన ప్రజలు తమ స్వరమును యిప్పటికంటె హెచ్చు వలసియుండుననియు వారు బోధించిరి.

తర్వాత ఇజార్ ప్రజాకీయమండలముయొక్క అధ్యక్షులగు అమృతలాల్ త్రివేదిగారు సంస్థానాధిపతులు తమ నిరంకుశాధికారమునకు ఏ భంగమును రానీయకుండునట్లుంచుటకు మంచిసమయము కనిపెట్టిరనియు, యిప్పుడు వారి ప్రచారమును ఎదుర్కొననిచో సంస్థానప్రజల స్థితి చెడగలదనియు చెప్పిరి.

అంతట చెల్‌శంకర్‌గారు భారతదేశ సంస్థాన ప్రజామహాసభ సాధించిన కార్యములను వర్ణించిరి. ఆమహాసభ చేసినకార్యము లన్నింటిలో కెల్ల సంస్థానాధిపతుల దుష్పరిపాలనమును ప్రపంచమున కంతయు వెల్లడిచేయుట గొప్పదని ఉపన్యాసకులు తలచిరి.

భద్రకుమార యాజ్ఞికులుగారు ఉపన్యసించుచు యింక ఇంగ్లండుకు ప్రతినిధులనుపంపు అవసరములేదనియు, సంస్థానప్రజలను ఇంగ్లండులోని జనులతో మొఱపెట్టుకొనుటకు బదులు గాంధిమహాత్మునితోను తదితరులైన బ్రిటిషిండియా నాయకులతోను మొరపెట్టుకొనుట మంచిదనియు వారు సూచించిరి.

కన్యాలాలు కాలయంత్రిగారును, జమ్నాదాసు మాధవజీ మెహతాగారును కూడ ఉపన్యసించిరి.

నూతన రాజ్యాంగ విధానమువలన బ్రిటిషువారి అధికారము మరింత స్థిరపడు చున్నది. భారతదేశముయొక్క స్వాతంత్ర్య మెట్లు దెలి...

గ్రహించు చుండుటకు ఏర్పాట్లు చేయబడుచున్నది. బ్రిటిషుసార్వభౌమునకును, స్వదేశసంస్థానాధిపతులకును స్వయముగా సంబంధమును గల్పించి స్థిరము చేయుటవలన సంస్థానాధీశుల నిరంకుశాధికారము శాశ్వతముగా చెలాయింపబడును" అని మార్వాడీ విద్యాలయములో జరిగిన సంస్థానప్రజాసభ సమావేశములో జిన్నా దాసు ముహతాగారు ఉపన్యసించిరి.

స్థానిక వార్తలు

ప్రమాదములు

కొత్తపేటలో నుండు వీరయ్యాలను ౪౦ ఏండ్ల అతడు ఆదివారము ౯ వ తేదినాడు ఉదయము జట్కా తొక్కించుటచే గాయపడెను. అతని ఎముక విరిగెను.

అదేరోజే అసనుద్దినుల్లా అను భువనగిరికి హైదరాబాదుకును మధ్యనున్న మోటారు గుద్దుకొని పడ్డ వానిని కాల్ క్రిందుబడగా, ముర్తి అను ప్రయాణికునికుడి చేయి విరిగెను.

సైనికోద్యోగులకు యిండ్లు

హైదరాబాదు కొల్పులప్ర మొదటి దళములో పనిచేయు సైనికోద్యోగులకు గోల్కొండ కోట వెలుపల టోలీచౌకి మొదలుకొని షేక్‌పేటవరకు ౭౬ ఎకరాల కొలతగల ప్రదేశములో యిండ్లుకట్టించుటకు ప్రభుత్వమువారాలోచించుచున్నట్లున్నది.

మునిసిపలు సభ్యులకు కంట్రాక్టులు కూడదు

... తేదావుగారి సిఫారస్సు నంగీకరించి ప్రభుత్వము వారు ఒక ఆజ్ఞనిచ్చినారు. అందువలన ఏనుగాని మునిసిపలు సభ్యుడు కంట్రాక్టు పొందగావే సభ్యత్వము రద్దగును. ఇప్పటికే కంట్రాక్టులను పొందిన సభ్యులకీసూత్రము అన్వయించదు.

మహబూబుకాలేజి ప్రాత విద్యార్థులకు మర్యాద

గత ఆదివారము మహబూబుకాలేజి కమిటీ వారు ఈ మధ్య హెచ్. యస్. యల్. సి. పరీక్ష ప్యాసైన వారికి సత్కారము చేసిరి. అటులను ఉపాహారమును అయిన తర్వాత ప్రిన్సిపాలు ప్యాసైనవారిం ప్రశంసించిరి... యొక్క ఉన్నతిగా అభివృద్ధికై ప్రయత్నింప వలెననిరి. తర్వాత ... గౌరవకార్యదర్శిగారు ఉపన్యసించిరి. విద్యార్థుల తరఫున ... కృతజ్ఞతను చెప్పిరి.

నమ్మకద్రోహములు

షాలిబండా కోతవాలీ అత్రాఫ్ బల్దా, నబ్బీఖాన్ ముఖాదరేట్లో సర్కారీ ఖజానాలో గుమాస్తాగానుండి రూ ౩౨౦౦౦ లతో పరుగెత్తి పోయెనని తెలియగా పోలీసులు విచారించి మన్నెంపల్లిలో అనుమానముగ అతనిని అరెస్టుచేసి కలిగోధన యుంచగా ... జరుగుచున్నది.

కేశవ ... తాలూకా ఖజానాలో గుమాస్తా అయిన లక్ష్మీనారాయణ అనే రూ ౫౦౦౦౦ లను కాజేసినట్లు చెప్పబడుచున్నది.

వామనరావు నాయకునిగారికి ఆనీగారి పిలుపు

పూనాలో జులై ౨౨ వ తేదినాడు జరుగబోవు కాంగ్రేసు నాయకుల సమావేశమునకు హైదరాబాదునుండి వామనరావు నాయకునిగారు అనిగారిచే ఆహ్వానింపబడిరని తెలియుచున్నది.

ప్రభువుగారికి అభినందన

ఈమధ్య అరబ్బీ సంరక్షణ సంఘము (అరబ్ సేఫ్ గార్డ్ అసోసియేషన్) సంపూర్ణసభ జరిపి మ. ఘ. వ. నిజాం ప్రభువుగారికి కొన్ని జబ్బులు వచ్చినందుకు తమ సంతోషమును దెల్పు తీర్మానమును చేసెను.

గుల్బర్గా దర్గాను వశముచేసికొనుట

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి ఉత్తరువుచే దర్గా హజ్రత్ ఖ్వాజాబందా నవాజ్ నిర్వహణ పదవినుండి తొలగింపబడిన సజ్జాదా సాహెబ్ గారి స్థానమున వారి పెద్ద కుమారుని స్థాపించి దస్తర్‌బంద్ జరుపుటకై ఆల్ హాజ్ మౌలానా సయ్యదు మహమ్మదు బాద్షాహుసేనిగారు గుల్బర్గాకు బయలుదేరినారు. ఇస్లాంద్దీను ... గారుకూడ వారితో పోవుచున్నారు. సజ్జాదా ... వాన్సు యొక్క ఆధీనములో నున్న తీసుకొనుటకు ఉండవలయును.

అర్థికశాఖా కార్యదర్శిగారికి విన్నపము

... సానివాస ... యొక్క ప్రాత విద్యార్థులు గతవారము అర్థికశాఖా కార్యదర్శియగు నవాబు ఫకీర్ యార్జంగు గారివద్దకు కొందరు రాయబారులను పంపిరి. ... ప్రిన్సిపాలు పదవివిషయమై ఒక విన్నపము జేసికొనిరి.

రాకపోకలు, ఉద్యోగవిషయములు

మ. ఘ. వ. నిజాంప్రభువుగారి సేనానాయకుడగు మేజర్ జనరల్ నవాబ్ ఉస్మాన్ యారుదౌలా బహదర్ గారు సెలవు ముగిసిన తరువాత తిరిగి ఉద్యోగములో చేరినారు.

లెఫ్టినెంటుకర్నలు సి. ఆర్. వి. ... గారు సెలవుపై పోవుటచే వారి స్థానములో కెప్టన్ అహ్మద్ అష్రఫ్ గారు నియమింపబడిరి.

కాంగ్రెసునాయకుల సభ

పూనాలో కాంగ్రేసు నాయకుల సభను ఏర్పాటుచేయుటకు వివిధ్యాలయములనుండి వచ్చు ప్రతినిధులకు సనాతన ధర్మశాలలో వసతులేర్పరచబడెను. తిలక్ మెమోరియల్ హాలులో గాంధిగారు విశ్రాంతిగా కూర్చుండి సభను చూచుటకు ఏర్పాటు చేయబడెను ... కొందరు గొప్పవారికి మాత్రము ఉన్నతాసనములు ఏర్పాటుచేయబడినవి.

జులై ౧౨ వ తేదినాటి ప్రకటనలో ... సభను తాను ప్రారంభించునట్లును, తర్వాత మహాత్ముడు ... విషయములను స్పష్టముచేయుచు ఉపన్యసించునట్లును, పిమ్మట ఆ విషయములనుగూర్చి చర్చజరుగునట్లును తెలిపిరి.

సభకురమ్మని పిలువబడినవారి సంఖ్య జులై ౧౧ నాటికి ౪౨౨, డాక్టరు అన్సారి, సయ్యద్ మహమూదు, జమ్నాలాల్ బజాజ్‌గారు సభకురారు. జులై ౧౧ నాడు వైద్యసంఘము గాంధిమహాత్ముని పరీక్షించి సభలో ఉపన్యసించుటకు వారికి అనుమతి నిచ్చెను. డాక్టరు పోయినతర్వాత రాజగోపాలాచారిగారును ఆసిగారును గాంధిగారితో చాలాసేపు మాట్లాడిరట.

ఇంతలోగా అసోసియేటెడు ప్రెస్సు ఒకపుకారును వ్యాపింపజేసెను. గాంధిగారు వైస్రాయిగారితో మాట్లాడదలచగా వైస్రాయిగారు నిరాకరించిరని అపుకారు; రాజగోపాలాచారిగారు ఆరెండు విషయములను "అసత్యములని", అధికారులకును అట్లే తెల్పినారు. గాంధిగారు దేశమునకు గౌరవకరమగు ప్రభుత్వముతో సంధిచేసికొనుటకై మొండిపట్టు తో నున్నారని తెలియుచున్నది. కాంగ్రేసు నాయకులందరు వారి అభిప్రాయముతో ఏకీభవింపవచ్చును.

జూను ౨౮ నాడు లండను హైడ్ పార్కులో సర్ అక్బర్ హైదరిగారును వారితోనున్న హైదరాబాదు ప్రముఖులను విందుచేసిరట. అవిందుకు చాలామంది గొప్పగొప్ప యూరపీయులు, భారతీయులు వచ్చియుండిరట.

హైదరాబాదు మునిసిపలు సభ

గతవారములో హైదరాబాదు పురపాలక సంఘము వారు సంపూర్ణ సమావేశము జరిపిరి. ఆసభలో ... క్రమము (... సెంటరు), దారుల్‌షిఫా ఒకమురుగు కాల్వను కట్టించుటకుగాను రూ ౧౨౦౦౦ లను మంజూరు చేయుటకు తీర్మానింపబడెను. పురపాలక సంఘ సమావేశముల కుతమ్ముని ప్రతినిధి హాజరగుటకు అనుమతి ... అసోసియేటెడు ప్రెస్సువారు పెట్టిన దరఖాస్తు విచారింపబడెను. ఆదరఖాస్తును రాజకీయశాఖవారి ఉత్తరువునకై పంపుటకు తీర్మానింపబడెను. పురపాలక సంఘ సభ్యులైనగు రామచంద్రనాయకుగారు నిజాం సంస్థానపు రైల్వే యొక్క స్థానికసలహా సంఘ సభ్యులుగా ఎన్నుకొనబడిరి. పన్నుల శాఖ యొక్క కార్యదర్శిగారి సూచనపై యిద్దరు యిన్స్పెక్టరులు ... జరీ చేయబడిరి. ఇప్పటికిపుడింకా పురపాలక సంఘమువారికి రాకయున్న బకాయిలను వసూలుచేయుటయే ఉద్యోగముల ఉద్దేశ్యము.

ఇటువంటి

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ ఆషాఢ బ॥ ౫

బుధవారము



ఆశాభంగము

మ. ఘ. వ. నిజాం ప్రభువరుని ప్రభుత్వమునకు రెసిడెన్సీ బజారులను యిచ్చివేసిన సందర్భములో అ పోసియేటెడు ప్రెస్సు రెసిడెన్సీ బజారులలో నివసించు పౌరులకు సంతోషము గలిగించువార్తనొకదానిని ప్రకటించి యుండెను. రెసిడెన్సీ బజారులనిచ్చినట్టి బ్రిటిషు ప్రభుత్వమువారును ఆ ప్రదేశమును పొందినట్టి మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారును అచటనివసించు ప్రజలు రెసిడెంటుగారి పాలనమందు అనుభవింప గల్గిన స్వాతంత్ర్యమునకును, హక్కులకును, నూతన ప్రభుత్వములో భంగము రానీయకుండుటకు ఒప్పుకొనినట్లు ఆవార్త తెలిపి యుండెను. ఆవార్త యెంతమట్టుకు యథార్థమో యని మేము సంశయ డోలాయమానచిత్తులమై యుంటిమి. ఇప్పుడు సుల్తానుబజారు అనబడు ఆ రెసిడెన్సీలో పత్రికల నిషేధవిషయమున మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారొసగిన యాజ్ఞ ఆ అసోసియేటెడు ప్రెస్సువార్తను నిరాధారము చేసినది. గతబుధవార సంచికలో ప్రకటించిన ఆయాజ్ఞ యిట్లు చెప్పుచున్నది.

౧౩౪౬ ఫసలీ తీరు నెల ౨౬ తేదీనాటి జరీదాలో ప్రకటింపబడిన ప్రకటనయొక్క రెండవ ప్యారాలో రెసిడెన్సీలో దత్తమైన భాగము ప్రభుత్వకార్యముల కన్నిటికిని, హైదరాబాదు నగర తత్పరిసరములలో నొకభాగముగా పరిగణింపబడగలదని చెప్పబడియుండెను. అప్యారా ననుసరించి యిదివరకు రెసిడెన్సీబజారులని ప్రసిద్ధిజెందిన సుల్తానుబజారుయొక్క సరిహద్దులలో మ. ఘ. వ. నిజాంగారి రాష్ట్రములో నిషిద్ధమైన పత్రికలన్నియు నిషిద్ధములేయని తెలుపబడుచున్నది.

ఇది ఒకపత్రికానిషేధ విషయమగునాజ్ఞ. ఇక నిట్లే క్రమముగా సభానిషేధము, ఖాన్గీపాఠశాలల నిర్బంధము— మొదలగువా... మున మ. ఘ. వ. నిజాంగారి...

...యుం ...త్వశాసన ...యుండవలె ...లము. కాని ...వలంబింపబడిన ...పూర్వముగా అభి... విధానము కొన్ని ...కతమునకో కొన్నిం...

రెసిడెన్సీబజారులలో కొన్ని పత్రికలను చదువుటకు అర్హులుగనుండిన ప్రజలు ఆచోటుసుల్తాను బజారుకాగానే వాటిపఠనమున కనర్హులైనారా? అవును అయినారట. మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి గౌరవమునకు కళంకాపాదకము కాబట్టి అట్లన వీలులేదు. నిజముగాకూడ అట్టి మార్పును ఊహింపనవకాశములేదు. అసలాపత్రికలే చదువుటకు తగనివని మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి అభిప్రాయమా? ఆపత్రికలను చదువవచ్చుట వలన ప్రభుత్వమునకుగాని ప్రజలకుగాని ఉపద్రవము సంభవించి యుండినట్లు రెసిడెన్సీబజారుల చరిత్రయందు నిదర్శనమేదియు లేకుండగా, నిజాంప్రభుత్వమువారా పత్రికలను నిషేధించుట బ్రిటిషు ప్రభుత్వమువారి యుక్తాయుక్త వివేచన శక్తిని శంకాపాత్రము జేయుచున్నది. బ్రిటిషు ప్రభుత్వమువారి వివేకముతో ఈయాజ్ఞకేమియు సంబంధములేదు. మ. ఘ. వ. నిజాం రాష్ట్రమందు పరిపాలనా ద్వైవిధ్యమును లేకుండ జేయుటయే దీని యుద్దేశ్యము అని చెప్పవచ్చును. అయితే రాష్ట్రమంతటిలోనుకూడ అట్టి నిర్బంధములు లేకుండ జేయుట సుపరిపాలనకు మార్గము కాజాలదా? అని మాప్రశ్న. కొంతకాలము స్వాతంత్ర్య సుఖము ననుభవించిన ప్రజలుగల రెసిడెన్సీబజారులు మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి వశము చేయబడుటచే తక్కిన నిజాంరాష్ట్రమున కూడ యిదివరకుండు నిర్బంధములు తొలగవచ్చును అని మేము రెసిడెన్సీదత్తము చేయబడునను నప్పటినుండియు ఆశించి యుంటిమి. ఇప్పుడు ఆ ఆశను దుఃఖముతో వదలుకొనవలసినట్లేగదా!

హైదరాబాదు హిందువుల విన్నపము

మహా ఘనతవహించిన ప్రభుత్వమునకు

హైదరాబాదుసంస్థాన హిందూప్రజలయొక్క సాయనఘమువారు గతసప్తము నెల తేదిని నైజాం ప్రభుత్వమువారికి పంపిన విజ్ఞప్తిపత్రమునందిట్లు చెప్పబడియున్నది:—

సంస్థాన ప్రభుత్వమువారు ౧౯౩౭ మార్చి ౨౨ వ తేదిని ఢిల్లీనుండి జారీచేసిన ప్రకటనలో చెప్పబడిన యంశములకు మేము సంతృప్తి పడుచున్నాము. సంస్థాన ప్రభుత్వముపాడు తమ పాలనముక్రిందనున్న అన్ని మతములవారికిని సమాన... నే లోపమందుండనియు పక్షప... తన విషయమునందుగాని, మతవిషయమును కుంచి ప్రజలందరికిని శాంతిజనము ...నే కోరుచుందురని యు సకల ప్రకటనలో ...ది. మరియు సంస్థానాధిపతి యేమతమునకు చెందిన ప్పటికిని, సంస్థానముయొక్క పరిపాలనమందు ఏమతము నకు చెందినప్పటికిని, సంస్థానముయొక్క పరిపాలనమందు ఏమతమునకుగాని ప్రత్యేకాధిమాన మిచ్చుటకిని జూపకుండ, అన్ని వివిధమతములవారికిని చెందిన పవిత్రస్థలములను అన్నిటిని. ప్రాణములకు ఒకేవిధముగా సంరక్షింపబడుట తన ప్రధానవిధియుగా తలపోయుదురు భావించుచుండునని, ఫసలీ ౧౩౩౬ నవంబరు ౨౨ వ తేదిని ప్రకటింపబడిన ఫర్మానులో చెప్పబడినందుకు కూడ మేము సంతృప్తి జెందియున్నాము. పైనచెప్పబడిన విధముగా ప్రభుత్వమువారి సదుద్దేశమును మేము నమ్ముకొనియున్నాము. కాబట్టి మేము యీ దిగువనివ్రాసిన విషయముల నన్నిటిని ప్రభుత్వమువారు గమనించి సంస్థానముయొక్క హిందూప్రజలకు కలుగుచున్న అదరకాయి లోపములను తొలగింపవలసినదని విన్నవించుచున్నాము.

(౧) మహమ్మదీయ మతగురువులకు ఖర్చులక్రింద ప్రభుత్వమువారు ప్రతిసంవత్సరము వినియోగపరచుచున్న మొత్తము ౧౯౫౧ సం॥ లో రూ ౩౨౮,౦౮౫ వరకు హెచ్చినది. ౧౯౪౨ సం॥ లో విశేషములందున్న మసీదులకు మతాధికారుల నిమిత్తము రూ ౫౯౨౫, ౭౩౦ ల మొత్తమును ప్రభుత్వమువారు తొలగిరి. ఈ మొత్తములు సంస్థానములో నివసించుచున్న వివిధ మతస్థులగు అందరి ప్రజలనుండి యును ప్రభుత్వమువారికి చేరగా రాబడినుండి ఖర్చుచేయబడినవి. కాబట్టి యింత పెద్ద మొత్తములు మహమ్మదీయ మతగురువుల విషయమునకు మాత్రమే ఖర్చుచేయబడి, అందులో కొద్ది మొత్తమైనను సంస్థానములోనున్న హిందూ మతగురువుల విషయమునగాని క్రైస్తవ మతగురువుల విషయమునగాని ఖర్చుచేయబడకుండుటకు కారణమును తెలిసికొనగోరుచున్నాము. మరియు, సంస్థాన ప్రజలయొక్క వత్తో... కొరకు పట్టిన రివెన్యూనుండి ఖర్చుచేయుటలో కొం... కాని, విశేషములందున్న మసీదులకును రా... మతముల నిమిత్తము రూ ౫౯౨౫,౭౦౦ మొత్తమును ఖర్చుచేయుటలో నెట్టి సూత్రమున్నదో మేము తెలిసికొనగోరుచున్నాము.

(౨) ప్రతిసంవత్సరము మక్కా యాత్రికులకు ఖర్చులను ప్రభుత్వమువారు పబ్లిక ద్రవ్యమునుండి యిచ్చుచున్నారు. ఇందువలన సంస్థానమునకు కలిగెడి లాభమేదో మేము తెలిసికొనగోరుచున్నాము. కాశి, రామేశ్వరములకు పోవునట్టి హిందూ యాత్రికులవిషయమునగాని, పాలెస్టీను రోము నగరములకు పోవునట్టి క్రైస్తవ యాత్రికుల విషయమునగాని, యిట్టిఖర్చులు ప్రభుత్వ బడ్జెటులో చేర్చుటను గానము.

(౩) మహమ్మదీయ పండుగలకు ఖర్చులు బడ్జెటులో చేర్చబడినవి. కాని హిందూపండుగల విషయమున యెట్టిఖర్చు చేర్చబడలేదు. సంస్థానముయొక్క జనసంఖ్యలో ౭/౮ భాగము హిందువులున్నప్పటికిని. హిందూ పండుగల విషయమున నెట్టిఖర్చు కూడ బడ్జెటులో చేర్చబడలేదు. ప్రభుత్వమువారిందుకును కారణమును తెలిపెదరా?

(౪) ప్రతిసంవత్సరము మహమ్మదీయులకును, రోమన్ కాథలికులకును, పార్సీలకును, పంచిపెట్టబడుచున్న మొత్తములు, సంస్థానములో వివిధమతములకు చెందినవారి జనసంఖ్యనుబట్టి పంచిపెట్టబడుచున్నవో లేవో ప్రభుత్వము వారు గమనింపవలసినదని కోరుచున్నాము.

(౫) మతసంస్థలక్రింద ఖర్చులు ౧౯౧౫ సం॥లో రూ ... నుండి ౧౯౩౦ సం॥ లో రూ ౩౧౭౬,౩౭౪ వరకు పెరిగెను. వివిధ మతసంస్థలక్రింద ఖర్చులు యేవిధముగా నిర్ణయింపబడుచున్నవో ప్రభుత్వమువారు గమనింపవలసినదని కోరుచున్నాము.

సంస్థానమునకు బయట యితర స్థలములందున్న వివిధ సంస్థలకు ప్రభుత్వమువారు ప్రతిసంవత్సరము మొత్తముమీద రూ ౪౭౩,౦౩౦ గ్రాంటు చేయుచున్నారు. ఇందులో చాల యెక్కువభాగము మహమ్మదీయ సంస్థలకే యొసగబడుచున్నది. కాబట్టి యీమొత్తములు ముఖ్యముగా మహమ్మదీయ విజ్ఞానాభివృద్ధికే వినియోగింపబడుచున్నవనియు, హిందూ విజ్ఞానమును పోషించుటకు ప్రభుత్వమువారట్టి శ్రద్ధయును దీసికొనుటలేదనియు, అభిప్రాయపడవలసి వచ్చుచున్నది.

పై విషయములను బట్టిచూచినచో మహమ్మదీయులకు ప్రత్యేకాధిమానము జూపుచున్నారని భావింపవలసి వచ్చుచున్నది. కాబట్టి, యీవిషయముల నన్నిటిని ప్రభుత్వమువారు శ్రద్ధతో విచారించి, హిందువులకు న్యాయము జేసెదరుగాక యని విన్నవించుచున్నాము.

పై విజ్ఞప్తిపత్రమునకు యీక్రిందివారి సంతకములు గలవు:— శ్రీయుతులు వామను ఆర్. నాయకు (సాయి సంఘాధ్యక్షుడు) కే. యస్. వైద్య (కార్యదర్శి) ఇతరసభ్యులు రా॥ సా॥ లక్ష్మీనివాస రామలాలు, అంబదాసరావు (వకీలు) దిగంబరరావు (వకీలు), రామచంద్రరావు వి. కే. కొరట్కారు (బారిస్టరు), గోపాలరావు (అడ్వొకేటు), రామాచారి (వకీలు), ఎస్. హెచ్. మహోల్కారు, ఎస్. వి. భోగ్లాంకారు, ఎస్. వి. ఫటకు, ఎం. రామచంద్రరావు, పాండురంగ వి. జోషీ, వి. ఏ. పటేలు, గార్లు. (ఆంధ్ర పత్రిక)

రాజకీయ ఖైదీల విడుదలలు

శ్రీయుత పి. నారాయణమూర్తిగారు కన్ననూరు జెయిలునుండి, టి. శివరామయ్య, వాసిరెడ్డి హనుమాయమ్మగార్లు కోయంబత్తూరు జెయిలునుండి విడుదలచేయబడి జూలై ౪ సాయంకాలము మదరాసు చేరిరి. వీరందరివారి శిక్షాకాలము పూర్తికాకముందే జూలై ౩ వ తేదీన విడుదల చేయబడిరి. రెండు జెయిళ్లలోను తెలుగువారు రాజకీయ ఖైదీలు మొత్తము పదిమందికన్న ఎక్కువలేదని తెలుపుచున్నారు. కోయంబత్తూరు జెయిలులో శ్రీ ద్వివేది లింగరాజుగారు చాల నీరసముగ నున్నారట.

ఆరోగ్యస్థితులను గమనించి బల్లాభాయి దేశాయిగారిని నాసిక్ చెరసాలనుండి జూలై ౪వ నాడు విడుదల చేసినటుల బొంబాయి క్రానికల్ పత్రిక ప్రచురించెను. శిక్షలో యింకా నెలయుండగనే వీరిని విడుదలచేసిరి.

భారతకాంగ్రెసు స్థాయి సంఘసభ్యుడగు సంపూర్ణానందుగారిని మరి పెక్కుమంది సి. క్లాసు ఖైదీలను జాన్సీజయిలునుండి వారిశిక్షాకాలము పూర్తికాకముందే జూలై ౫ నాడు వదలిపెట్టిరి. సంపూర్ణానందుగారింకను ౫ నెలలు శిక్ష ననుభవించవలసి యున్నది.

జనాబు గౌసుబేగు షాహెబుగారిని వేలూరు చెరసాలనుండి విడుదలచేసిరి. వీరు జూలై ౬ తేదియందున ౯-౪ గంటలకు రైయినులో చీరాలవచ్చిరి. చీరాలనుండియు పేరాల నుండియు పెక్కువందల మంది వారికి స్వాగత మొసగుటకు రైలుస్టేషనుకు వచ్చియుండిరి.

శ్రీయుత పిడుగొండ వెంకటరావుగారు, సీతానగరం ఆశ్రమమున నిర్బంధింపబడి మూడేండ్లు శిక్ష విధింపబడిన వారు, వేలూరు జయిలునుండి ౫ వ తేదిన విడుదల చేయబడిరి. వీరిశిక్ష ౧౪ సంవత్సరముదే పూర్తియైనది. వీరికి విధింపబడిన రూ ౧౦౦౦ జరిమానా వసూలాయినవి. ఇప్పుడే షరతులులేక విడుదలచేయబడి మదరాసు వచ్చిరి. వేలూరు జెయిలులో ఏక్లాసువారు ౧౨ గురును, బిక్లాసువారు ౩౦ మంది రాజకీయ ఖైదీలున్నారనియు, అందరు ఆరోగ్యముగ నున్నారనియు, తెలియుచున్నది.

బాపట్ల తాలూకా స్వర్ణ కాపురస్థులు శ్రీ చీరాలరాఘవయ్యగారు కన్ననూరు చెరసాలనుండి ౨ వ తేది విడుదల చేయబడి చెన్నపురి కరుదెంచిరి. వీరు నాలుగు నెలలు ముందునే విడుదలచేయబడిరి. ౭ మాసములనుండి తమ బంధువులు వ్రాయు ఉత్తరము లేవియును, కన్ననూరు చెరసాలలోని నిర్బంధితులకు అందజేయబడలేదనియు, జైలు అధికారులకు నిర్బంధితులకు అభిప్రాయభేదములు జనించుటవలన అధికారులు లేఖలను రానివ్వలేదనియు తెల్పిరి. వీరు ఆరోగ్యకరముగనే యున్నారు. వీరిదివరలో రెండుమారు శిక్ష ననుభవించినారు. శ్రీ రాఘవయ్యగారితో బాటు పొన్నూరు కాపురస్థులు శ్రీ తూములూరి కోటీశ్వరరావుగారును ౭వ తేది విడుదలయై చెన్నపురికేతెంచిరి. వీరు జైలునందుండగనే వీరి మాతాపితలిరువురును గతించిరి. వీరిసోదరులు శ్రీ తూములూరి శివరామయ్యగారు కోయంబత్తూరు జైలునుండి ౩ వ తేది విడుదలచేయబడి స్వగ్రామము చేరుకొనిరి.

—

రాజకీయ నిర్బంధములు

నాటిగంటి కుట్రకేసు సందర్భములో అరెస్టు చేయబడిన ప్రేమసెహాయ్ నందిగారిని జూలై ౪ తారీఖు ప్రధాన రాజధాని మేజస్ట్రేటు విడుదలచేసెను. కాని పోలీసువారు బెంగాలు చట్టముక్రింద మరల అరెస్టుచేసిరి. ఉపేంద్ర మోహన [illegible]గారిని కూడ నిటులనే అరెస్టుచేసిరి.

రేపల్లె తాలూకా పమిడిమఱ్ఱు వాస్తవ్యులగు శ్రీయుత పి కోటయ్య చౌదరిగారు ఏప్రిలు నెలలో గుంటూరులో జాతీయవారి సందర్భమున అరెస్టుకాబడి ౬ మాసములు కఠినశిక్షకు గురియైరి. వీరు రాజమండ్రి చెరసాలయందు జిగటవిరోచనములవల్ల ౧-౭-౩౩ న వీరస్వర్గమును బొందిరి.

రాజఖైదీ శరచ్చంద్రబోసుగారి తండ్రి కటకములో జబ్బుగా నున్నందున పదిరోజులు సెలవుమీద బోసుగారు కటకమువెళ్లి తండ్రిని చూచి జూలై ౬ నాడుదయమునను కలకత్తాకు వచ్చిరి. వీరు తనకుటుంబముతో కుర్సాంగులో నివసించుటకు అనుమతి యియ్యబడెను.

క్రిమినల్ ప్రొసీజరుకోడునందలి ౧౪౪ సెక్షను ఉత్తరవు బొంబాయిలో జూలైనెల ౧౧ తేదినుండి ౨ నెలలవరకు అమలునందుండును. బొంబాయినగరములో నివసించువారు తాత్కాలికముగా సందర్శించువారు శాసనోల్లంఘన ఉద్యమము, తదితర ఆక్రమ సంఘములను ప్రోత్సాహమునకు సహాయమునకు ద్రవ్యమును వసూలుచేయుట సమావేశములు జరుపుట నిషేధింపబడెను.

మద్రాసు. హైకోర్టు, ఆస్ప్లనేడ్ రోడ్డులో ఒకయింటిపైనున్న యూనియన్ జాకును తొలగించి, దానిని తగులబెట్టినందుకు లోకనాథన్, ఆర్. యస్. కుమారస్వామి అను యిద్దరు కాంగ్రెసు వాలంటీర్లను నగర పోలీసువారు జూలై ౪ నాడు ఎగ్మూరు బెంచికోర్టులో హాజరుపెట్టిరి. మొదటి ముద్దాయికి రు ౩౦ జరిమానా లేక ౧ నెల శైదు విధించిరి. రెండవ ముద్దాయి కోరిక ననుసరించి నేరము ౧౧ తేదికి వాయిదావేసిరి.

హర్దాయిదగ్గర రైలుబండిని ఒక యూరోపియన్‌గారును హత్యగావింప ప్రయత్నించిన నేరమునకు ఖుబ్ సింగు, మరియిద్దరికి మీరటు మేజస్ట్రేటు రు ౨౦౦౦ రు ౧౦౦౦ రు ౫౦౦ జరిమానాలు విధించిరి.

హిందూ మహాసభ అధ్యక్షత

డాక్టరు అంబేద్కరు గారికొసంగు సూచన

ఢిల్లీ జూలై ౭ —

„హిందూస్థాన్ టైమ్సు" లండన్ విలేఖరి యీ క్రింది విధముగా తెలిపిరి —

ప్రస్తుతము లండనులోనున్న హిందూ ప్రముఖులందరు శ్వేతపత్రవిధానమునందు హిందువుల కన్యాయము జరిగినటుల ఆంగ్లేయాధిపతులకు తెలియజేయు నుద్దేశముతో సభ యేర్పాటు చేసిరి. సచ్చిదానందసింహా, డాక్టరు మూంజి, భాయిపరమానంద, సర్ హెచ్ యస్ గౌరు డాక్టరు అంబేదకర్, నానకుచంద్ గార్లు సభలో ఉపన్యసించిరి.

హిందూమహాసభ అధ్యక్షత పదవిని డాక్టరు అంబేద్కరుగారికి సమర్పించుటకు డాక్టరు మూంజీగారు సంసిద్ధులైరి. హిందూసంఘము నుండి అస్పృశ్యతా కళంకమును రూపుమాపునెడల తన జీవితమంతయు హిందూ సంఘ సేవకే ధారపోసెదనని డాక్టరు అంబేద్కరుగారు వాగ్దానముచేసిరి.

—

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభము పొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను, బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారము చేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాదు అనివ్రాయుడు.

కార్డులు, ఖుబూలియత్లు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలముగనుండునట్లు మంచి షరతులు చేర్చి, అందమగు కాగితములపై ముద్రించబడినవి ౧౦౦ కి రు ౨ లు. టపాఖర్చులు ప్రత్యేకము

ప్రాంసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించ బడినవి. ౧౦౦ కి రు ౨ లు టపా ఖర్చులువేరు

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధము చేయబడును

రసీదు ఫారములు, చెక్కుఫారములు, దరఖాస్తుఫారములు, టికెటు బుక్కులు, అప్పుపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండ ముద్రాక్షరశాల,
తూర్పుబజారు, హైదరాబాదు

G No N 7 Reg No M.2183



Printed and published by G, Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy